విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 8, జూన్ 2025

కూతలేరు వంక పూడికతీతపై తీవ్ర నిర్లక్ష్యం

విశాలాంధ్ర-నార్పల: మండల పరిధిలోని కూతలేరు వంక దక్షిణం నుంచి తూర్పు దిశగా పారుతూండేది. అత్యంత పుణ్య నదిగా భావించే ఈ నదిలో మాఘమాస సమయంలో ఎంతోమంది భక్తులు పుణ్య స్నానాలను ఆచరించేవారు. అంతేకాకుండా వంకలో నీరు పారితే ఎంతోమంది రైతులకు ఆధారంగా ఉండేది, అలాగే బోర్లు నీటి ఊటతో నిండుగా ఉండేవి. గత నెలలో కూతలేరు వంక పూడిక తీసేది ఎవరు. అనే కథనంతో పలు పత్రికలలో వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. ఇదే విషయం గురించి సంబంధిత చిన్న నీటి పారుదల శాఖకు చెందిన అధికారితో విశాలాంధ్ర విలేకరి ఫోన్ ద్వారా వివరణ కోరగా సదరు అధికారి నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడం గమనార్హం. రానున్నది వర్షాకాలమని, తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పుడు కూతలేరు వంకలో నీరు పారడం వీలు లేకుండా విపరీతమైన ముళ్ళ చెట్లు, వ్యర్థ పదార్థాలతో నిండిపోయిందని సత్వరమే పూడికతీత పనులను ప్రారంభించాలని సదరు అధికారికి తెలుపగా, తమకు ఎక్కువ పనులు ఉన్నాయని, గ్రామపంచాయతీ కార్యాలయం నుండి తమకు ఎటువంటి నివేదిక అందలేదని తెలిపారు.

కుదిరితే మీ గ్రామ పంచాయతీ శాఖ వారికి సమస్యని చెప్పి పారిశుద్ధ్య కార్మికుల ద్వారా ట్రాక్టర్‌లో వ్యర్థ పదార్థాలను తీసివేయించుకోవాలని ఉచిత సలహాలు ఇవ్వడం గమనార్హం. ఇందులో గమ్మత్తైన విషయం ఏమిటంటే గ్రామపంచాయతీ నుండి కూతలేరు వంక పూడిక తీతకు సంబంధించి పలుమార్లు నివేదిక అందించామని గ్రామ పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఇదే విషయాన్ని కలెక్టర్ వద్దకు తీసుకెళుతామని సదరు పాత్రికేయుడు సంబంధిత అధికారికి తెలుపగా వెళితే వెళ్ళండి చివరికి ఆ సమస్య తమ వద్దకే కదా వచ్చేదని.. తేలికగా కొట్టి పడేయడం విశేషం. ఇప్పటికైనా చిన్న నీటి తరహా పారుదల శాఖ కూతలేరు వంక పూడికతీత పనులను సత్వరమే ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈఓ ప్రసాద్ బాబుకు వినతి

విశాలాంధ్ర-అనంతపురం బ్యూరో : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ లక్షల వ్యాపారం చేస్తున్న, శ్రీ చైతన్య విద్యా సంస్థలను సీజ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈఓ ప్రసాద్ బాబుకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనంతపురం నగరంలో రుద్రంపేట బైపాస్ దగ్గర ఉన్న శ్రీ చైతన్య 10 బ్రాంచ్‌కి అనుమతి లేదన్నారు,పాము రాయిలో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల సీబీఎస్సీకి అనుమతి లేకపోయినా తల్లితండ్రులకు సీబీఎస్ఈ అని మాయ మాటలు చెబుతూ కర్నూల్లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నగరంలో గుల్జర్ పేటలో ఉన్న శ్రీ చైతన్య 8వ బ్రాంచ్ కి 8, 9 ,10 తరగతులకు అనుమతులు లేకపోయినా విద్యార్థులను చేర్చుకొని తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. టెక్నో సి బ్యాచ్, ఐకాన్ ఐపిఎల్ ,ఎంపిఎల్ గ్రూపుల పేర్లు ఏర్పాటు చేసుకొని 10వేల నుంచి 22 వేల వరకు పుస్తకాలను జొమాటో స్విగ్గి లాగా ఇంటికి డోర్ డెలివరీ చేస్తున్నారని ఒక్కో గ్రూపునకు ఒక్కొక్క ఫీజు ఏర్పాటు చేసు కొని లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్స్ క్లోజ్ అని ప్రతి శ్రీ చైతన్య బ్రాంచ్‌లో ఏర్పాటు చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఒక్క బ్రాంచ్‌కు కూడా క్రీడా మైదానం లేదన్నారు. డీఈఓ కార్యాలయంలో ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు సబ్మిట్ చేశారా లేదా అన్నది ఎంక్వయిరీ చేయాలి డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు యూనిఫార్మ్ బూట్లు తదితర స్టేషనరీ విద్యాసంస్థలలోనే కొనుగోలు చేయాలని తల్లితండ్రులకు హుకుం జారీ చేస్తున్నారన్నారు. ప్రత్యేక విచారణ జరిపి శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలని లేకుంటే పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ ,ఏఐఎస్బి నాయకులు విజయ్, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్, పవన్, ఎస్ఎఫ్ఐ శివ పాల్గొన్నారు.

కామ్రేడ్ జగదీష్‌ని కలిసిన ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర-శింగనమల : ఇటీవల కాలంలో హైదరాబాద్‌లోని హాస్పటల్లో మోకాళ్ళ శాస్త్ర చికిత్స చేయించుకొని అనంతపురంలోని తన స్వగృహానికి విచ్చేసిన కామ్రేడ్ డి.జగదీష్‌ని పలువురు నాయకులు ఆయన నివాసంలో కలసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించారు. ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీ,టి.రామాంజనేయులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు ఎన్. గోపాలకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు మండల నాయకులు ఏ చిన్న కుల్లాయప్ప, బాల నరసింహుడు, శివకుమార్, వరుణ్ పాల్గొన్నారు.

ఎస్ కేఆర్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలు

విశాలాంధ్ర-ఉరవకొండ : స్థానిక కరి బసవ స్వామి రిక్రియేషన్ క్లబ్ (ఎస్‌కెఆర్) ఆధ్వర్యంలో పదవ తరగతి ఇంటర్మీడియట్ ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యంత ప్రతిభ కనబరిచిన 6 మంది విద్యార్థిని విద్యార్థులకు శనివారం స్థానిక క్లబ్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మెమొంటోలతో పాటు నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవి మఠం ఉత్తరాధికారి కరి బసవ రాజేంద్ర స్వామి, హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ విద్యనే ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్తుందని చెప్పారు. సంస్కారంతో కూడిన విద్య నేటి సమాజంలో ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఎస్ కే ఆర్ క్లబ్‌లో పని చేస్తున్న బాయ్స్ యొక్క పిల్లలకు కూడా విద్యాభ్యాసం కోసం ఒక్కొక్కరికి రూ.10 వేలను క్లబ్ నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ఈశ్వరప్ప, ఎర్రిస్వామి, క్లబ్ ఉపాధ్యక్షులు ఎర్రిస్వామి నాయుడు, కార్యదర్శి సి, రవీంద్రనాథ్, జాయింట్ సెక్రెటరీ వడ్డే రమేష్ బాబు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-పామిడి: పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ అరుణ తెలిపారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఖాళీ అయిన సీట్లకు ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు విద్యార్థులు 7వ, తరగతిలో బి సి ఏ2,ఎస్సీ1, కాలనీలు ఉన్నాయని, 9వ తరగతి లో బిసిఏ1, కలవని వీటికి దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.

నేడు ఉచిత ఊపిరితిత్తుల మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని గుత్తి రోడ్డులో గల స్టార్ పారడైజ్ హైస్కూల్లో ఆదివారం ఉచిత ఊపిరితిత్తుల మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్, మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం పట్టణంలోని శాన్విక చెస్ట్ అండ్ ఎనర్జీ కేర్ వారి సహకారంతో డాక్టర్ కోనా మురళీధరరెడ్డి ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం ఉంటుందని, ఊపిరితిత్తులకు సంబంధించి ఏ విధమైన ఇబ్బందులు ఉన్న వారు ఈ శిబిరంలో చూపించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ శిబిరంలో రూ.వెయ్యి విలువ గల ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్ష ఉచితంగా నిర్వహిస్తారని డాక్టర్ కన్సల్టేషన్ కూడా ఉచితంగానే ఉంటుందని, గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వెల్లడించారు.

ఇంటి స్థలాల కోసం జెండాలు నాటిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-నార్పల: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాలలో 3 సెంట్లు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టి ఇల్లు ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తిఅవుతున్నా అమలు చెయ్యక పోవడంతో సిపిఐ ఆధ్వర్యంలో నార్పల మండలంలోని చామలూరు గ్రామంలో,ఇల్లు లేని నిరుపేదలు దాదాపుగా 80 మంది గుడిసెలు వేసుకోవాలని శనివారం కంప చెట్లు తొలగిస్తూ సిపిఐ జెండాలు నాటారు. ఈ స్థలంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ మూడు సెంట్ల ప్రకారం పంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, మండల కార్మిక సంఘం పెద్ద పెద్దయ్య, నారాయణప్ప, శీన, సంజీవ రాయుడు, సుందరమ్మ, పెద్దక్క, చాములూరు నిమ్మల ఉమాపతి, ఎర్రినాగప్ప, ఇందిరమ్మ, నారాయణస్వామి, ఎర్రి స్వామి, మహమ్మద్ పాల్గొన్నారు.

సిపిఐ పట్టణ మహాసభలు వాయిదా

విశాలాంధ్ర-తాడిపత్రి: సీపీఐ పట్టణ మహాసభ వాయిదా పడింది. శనివారం పట్టణంలోని చింతల వెంకటరమణ స్వామి దేవాలయ ఆవరణలో సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ సిపిఐ తాడిపత్రి సమితి ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన జెడ్ఎన్ ఫంక్షన్ హాల్లో సిపిఐ పట్టణ 3వ మహాసభలు జరపాలని సిపిఐ రాష్ట్ర పార్టీ నిర్ణయించిందని, ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎక్స్ ఎమ్మెల్యే కామ్రేడ్ కె.రామకృష్ణ హాజరు కావాల్సి ఉందని, అయితే కె.రామకృష్ణ అనివార్య కారణాలవల్ల, ఇతర పనులు నిమిత్తం రాలేకపోతుండటం వల్ల పట్టణ మహాసభలను ఈనెల 22వ తేదీకి మార్చబడిందని వెల్లడించారు. ఈ విషయాన్ని సిపిఐ కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి శ్రీరాములు, సూరి, నాగేంద్ర, అబ్రహం, నాగార్జున పాల్గొన్నారు.

షైనింగ్ స్టార్స్ కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

కలెక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం : ఈనెల 9వ తేదీన ప్రతిష్టాత్మకంగా నిర్వహించే షైనింగ్ స్టార్స్ కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంత పురంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి యోగా ంధ్ర కార్యక్రమం, షైనింగ్ స్టార్స్ కార్యక్రమం, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, తదితర అంశాలపై డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈనెల 9వ తేదీన షైనింగ్ స్టార్స్ కార్యక్రమం కింద 184 మంది 10వ తరగతి విద్యార్థులకు, 35 మంది ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల నగదు చొప్పున అందజేయాలని ఆదేశించారు. జిల్లా కార్యక్రమానికి సంబంధించి వెన్యూ గుర్తించాలని, ఈ కార్యక్రమం కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈనెల 8వతేదీన ఆదివారం నగరంలోని శిల్పారామంలో చేపట్టే యోగాంధ్ర కార్యక్రమం కోసం లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలన్నారు. ఈనెల 12వ తేదీ కొత్త ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 11వ తేదీన వివిధ మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రారంభోత్సవాలు చేయాలన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా మంజూరులు ఇచ్చి స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడి ప్రారంభోత్సవాలు చేయాలని ఆదేశించారు. పీఆర్, ఇంజనీరింగ్, ఇతర శాఖల వారు మౌలిక సదుపాయాల ప్రారంభోత్సవంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పలు రకాల ఆస్తులను కూడా పంపిణీ చేయాలన్నారు. మండలాలలోని గ్రామాలలో ఫారంపాండ్లు, ఇతర అభివృద్ధి పనులు ప్రారంభించాలని, ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 12వ తేదీ సాయంత్రం 5 నుంచి 8:30 వరకు అమరావతిలో ఒక కార్యక్రమం ఉంటుందని, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, జిల్లా అధికారులు అందులో పాల్గొనాలని, ఈ విషయం వారికి తెలియజేయాలన్నారు. జిల్లా అధికారులు టీం అప్రోచ్‌తో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

ఆర్‌డీటీ సేవ్ పేరిట పాదయాత్ర

విశాలాంధ్ర-కణేకల్లు : మండలంలోని వైసీపీ నాయకులు మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు శెట్టూరు మండలం యాటికల్లు గ్రామానికి ఆర్‌డీటీ సేవ్ కార్యక్రమానికి పాదయాత్ర చేపట్టారు. తలారి రంగయ్య కార్యక్రమానికి కనేకల్ మండలం నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న, పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి ,బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు హళ్లి నాగరాజు. ఉడేగోళం వేమన్న జిల్లా వాణిజ్య ప్రధాన కార్యదర్శి పుల్లంపల్లి పెద్దరెడ్డి మండల కార్యవర్గ సభ్యులు మారేంపల్లి మహేష్ మారంపల్లి చంద్ర కనేకల్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

సన్మార్గంలో నడవాలని మతపెద్దల పిలుపు
సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

యాడికి పట్టణంలో

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో బక్రీద్ పండుగ వేడుకలను ముస్లింలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఈద్గాలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. అంతకుముందు పట్టణంలోని ముస్లింలు ర్యాలీగా ఈద్గాకు చేరుకున్నారు. ముస్లిం మత గురువు మాట్లాడుతూ ప్రవక్త హజరత్ ఇబ్రహీం త్యాగం ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఇస్లాం సూచించిన సన్మార్గంలో నడిచి పేదలకు దాన ధర్మాలు చేయాలని, పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు అలింగనం చేసుకున్నారు.

బొమ్మనహాల్‌లో..

గుత్తి పట్టణంలో..

కణేకల్‌లో...

యోగాసనాలు క్రమ పద్ధతిలో చేస్తే ఆరోగ్యం మెరుగు ..

జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ

విశాలాంధ్ర - అనంతపురం: యోగాసనాలు క్రమ పద్ధతి లో చేస్తే మన ఆరోగ్యం మెరుగుపడు తుందని జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ తెలిపారు. శనివారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా అనంతపురం పట్టణం బళ్ళారి రోడ్డు ఎంవైఆర్ కళ్యాణమండపంలో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ యోగాసనాలు, మన సంస్కృతి సాంప్రదాయాల గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు. డీఎం అండ్ హెచ్ ఓ ఈబి దేవి మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వలన సంతోషంగా ఆరోగ్యంగా ఉంటూ హాస్పిటల్ వెళ్లే పని తగ్గుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ నెల 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి తప్పకుండా హాజరు హాజరుకావాలని పిలుపునిచ్చారు. జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి నాగరాజు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశం మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. దైనందిక కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజు 45 నిమిషాలు యోగా మెడిటేషన్‌కు కేటాయించి యోగాసనాలు మెడిటేషన్ చేయడం వలన మిగిలిన టైం రోజంతా సంతోషంగా ప్రశాంతతతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, డీఎంఅండ్‌హెచ్ఓ డా. ఈబీదేవి, డీపీఓ నాగరాజు, డీఐపీఆర్ఓ పి.గురుస్వామి శెట్టి, ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ భాస్కర్, డాక్టర్ లాల్య నాయక్, ఈషా ఫౌండేషన్ స్వామీజీ దక్షరి, ఈషా ఫౌండేషన్ వాలంటీర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజారావు, అనంతపురం రూరల్ ఎంపీడీవో దివాకర్, పంచాయతీరాజ్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది

17న తిరుమలకు పాదయాత్ర

విశాలాంధ్ర-పామిడి : పామిడి పట్టణం నుంచి జులై 17 గురు వారం నుండి 29 జులై వరకు 12 రోజుల పాటు పాదయాత్రను 500 మందితో నిర్వహిస్తున్నా మని.. పాదయాత్ర బృందం ఆహ్వాన సంఘం, భావసార క్షత్రియ భజన మండలి ప్రకటిస్తూ కరపత్రాలు విడుదల చేశారు. భోగేశ్వర స్వామి దేవాలయంలో పాండురంగ స్వామి దేవాలయంలో విడుదల చేశారు. రెండు పూటలా భోజనం, కాఫీ, టీ, స్నాక్స్, అల్పాహారం, మంచినీరు అందిస్తామని, లగేజీకి ప్రత్యేక వాహనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాత్రివేళ ఆ ఆలయాలు, సత్రాల్లో వసతి కల్పిస్తామన్నారు. శ్రీవారి మెట్టు వరకు సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించారు.

నేమకల్లు అంజన్నకు విశేష పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసిన నేమకల్లు శ్రీ ఆంజనేయస్వామి వారికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు అనిల్కుమార్చార్యులు, సంతోష్కుమారాచార్యులు, పవన్చార్యులు పూజలు నిర్వహించారు. సు ప్రభాత సేవ, పంచాంబృతభిషేకం, నిర్మల్యవిసర్జన, అష్టోత్తర నిర్వహించి స్వామి వారి మూలవిరాట్కు పుష్పాలంకారణ చేసి నైవేద్యం సమర్పించిన అనంతరం మహామంగళహారతి ఇచ్చారు.

మాన్యువల్ కౌన్సలింగే కావాలి..

విశాలాంధ్ర-అనంతపురం రూరల్ : ప్రస్తుతం జరగబోవు ఎస్‌జిటి ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియలో వెబ్ కౌన్సిలింగ్ ఆప్షన్స్ వద్దని మాన్యువల్ కౌన్సిలింగ్ కావాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. నాసిరకం సాఫ్ట్‌వేర్ వల్ల ఇప్పటికే స్కూల్ అసిస్టెంట్స్ చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. అలాగే కొందరికి ప్లేస్‌లు కూడా సరిగా రాలేదని, ఒక పోస్ట్ ఉంటే ఇద్దరికీ ఆర్డర్స్ వస్తున్నాయన్నారు. ఎస్‌జిటిలు ఎక్కువ ఆప్షన్స్ ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది కాబట్టి మాట ప్రకారం మాన్యువల్ కౌన్సిలింగ్ పెట్టాలని కోరారు.

విద్యుత్ ఏఈ లేక కష్టాలు పడుతున్న రైతులు

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని, పెరవలి, తరిమెల, నలకం చెరువు, ఆకులేడు, మండల కేంద్రం శింగనమలలో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలు ఉన్నాయి, వీటి నిర్వహణకు విద్యుత్ ఏఈ లేక రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, వర్షాలకు ఈదురు గాలులకు కరెంటు పోతే ఏ అధికారిని ఏమని అడగాలో తెలియక రైతులు ప్రజలు తికమక పడుతున్నారు, ట్రాన్స్‌ఫార్మర్, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్, స్తంభాలు, వైర్లు, కావలసిన రైతులము ఆఫీసు చుట్టూ కాళ్లరిగేలా తిరిగి తిరిగి వెళుతున్నామని మా బాధలు మా గాధలు ఏ అధికారితో చెబితే తీరుతాయోనని ఆందోళన చెందుతున్నారు, ఇప్పటికైనా పై స్థాయి అధికారులు స్పందించి శింగనమల మండల కేంద్రానికి విద్యుత్ ఏఈని లైన్‌మెన్‌ను నియమించాలని రైతులు ప్రజలు కోరుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు

విశాలాంధ్ర-అనంతపురం బ్యూరో : బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు నిర్వహించామని ఎస్పీ జగదీష్ తెలిపారు. శనివారం జిల్లా వ్యాప్తంగా జరిగిన బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మసీదులు, ప్రార్థనా స్థలాలు, ఆయా పరిసరాల్లో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అనుమానాస్పద వ్యక్తులు ఆయా పరిసరాలలో సంచరించకుండా, చర్యలు చేపట్టామన్నారు. బక్రీద్ సందర్భంగా ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా నిఘా ఉంచామని వెల్లడించారు.

రక్తదానం చేసిన గుంతకల్ ముస్లింలు

విశాలాంధ్ర-గుంతకల్లు: మత సామరస్యం మా నినాదం రక్తదానమే మా విధానమని రెడ్ డ్రాప్ ఫౌండర్ రెహమాన్ అన్నారు. శనివారం స్థానిక బక్రీద్ పండుగ సందర్భంగా రెడ్ డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది.ముస్లిమ్ సోదరులతో పాటు హిందూ, మరియు క్రిస్టియన్ సోదరులు కూడా పాల్గొని దాదాపు 227 మంది రక్తదానం చేయడం విశేషం. హైదరాబాద్ నుండి ఉరవకొండ వరకు ఈ కార్యక్రమంలో వచ్చి బ్లడ్ డొనేట్ చేసారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సోదరులు గుంతకల్ నియోజకవర్గం ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి విచ్చేసి రక్తదాతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో రెడ్ డ్రాప్ ప్రెసిడెంట్ గులాం మహమ్మద్, ప్రధానకార్యదర్శి షఫీ, వైస్ ప్రెసిడెంట్ దివాకర్,గౌరవ అధ్యక్షులు ఇస్మాయిల్, ముస్లిం కమిటీ సభ్యులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ శవం లభ్యం

విశాలాంధ్ర-కూడేరు : మండల పరిధిలోని ఎన్.సి.సి క్యాంపు కార్యాలయం ప్రక్కన గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని కనుగొన్నారు, అక్కడ రైతు బహిర్గ భూమికి వెళ్ళుచుండగా చెట్ల దాపున మహిళ శవం ఆయన కంటపడడంతో ఈ సమాచారం కూడేరు పోలీసులకు అందజేశారు. పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకుని మహిళ మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం కొరకు అనంతపురం తరలించారు. ఆమె మరణించి దాదాపు 5 రోజులు అవుతుందని అంచనా వేశారు, మహిళా సేవలను గుర్తించిన వారు కూడేరు పోలీసులకు క్రింద నెంబర్944079 6814కు సమాచారం అందించాలని సిఐ రాజు, ఏఎస్ఐ రామానాయుడు తెలియజేశారు...

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 8, జూన్ 2025

అపరిష్కృత సమస్యలను పరిష్కరించండి ..

టీడీపీ నాయకులకు పరిటాల శ్రీరామ్ సూచన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో గత కొన్ని నెలలుగా వార్డుల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తక్షణమే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని టీడీపీ ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పార్టీ నాయకులకు సూచించారు. ధర్మవరం పట్టణంలో పలు సమస్యలను వార్డు నాయకులు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. తక్షణమే నాయకులను పిలిపించి వార్డుల వారీగా సమస్యలను గుర్తించి అధికారులు వెంట తీసుకువెళ్లి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అందులో భాగంగా విద్యుత్ శాఖ ఏడి , పట్టణ మున్సిపల్ కమిషన్ దృష్టికి 8,12,14,34 వార్డులలో విద్యుత్ శాఖకు సంబంధించిన కరెంటు పోల్స్, కరెంటు తీగలు ఇంటిపై ఉండడం తదితర సమస్యలను తీసుకువెళ్లగా తక్షణమే సమస్యను పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. అదేవిధంగా ధర్మవరం పట్టణంలో గత కొన్ని రోజులుగా చెత్త పేరుకుపోయిందని, సేకరణ పూర్తిస్థాయిలో చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. పార్థసారధి నగర్‌లో గత కొన్ని నెలలుగా మున్సిపల్ తాగునీరు కలుషితమై వస్తున్నందున ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతారని వార్డు టీడీపీ నాయకులు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే మున్సిపల్ కమిషనర్ మాట్లాడి సంబంధిత పైప్ లైన్ ను వెంటనే రిపేరు చేయాలని కోరగా ఆయన నాయకులతో కలిసి పార్థసారథినగర్ కు వెళ్లి కలుషిత నీరుకు సంబంధించిన పైప్ లైన్లను పరిశీలించారు. ఇంజనీరింగ్ డీఈ వీరేష్, ఫిట్టర్ నాగరాజును పిలిపించి తక్షణమే కలుషిత నీటి పైప్‌లైన్లు మార్చాలని ఆదేశించారు. దీంతో వార్డు ప్రజలు టిడిపి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సీఐ బోయ శేఖర్‌కు గోరంట్ల మైనార్టీల ఘన సన్మానం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండల వ్యాప్తంగా ముస్లిం మైనార్టీలు బక్రీద్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఈద్గా మైదానం వద్ద సిబ్బందితో బందోబస్తు నిర్వహించిన సీఐ బోయ శేఖర్ కు మైనార్టీ నాయకులు షేక్ అజ్మతుల్లా ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీలు శాలువాతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా సిఐ శేఖర్ ముస్లిం మైనార్టీలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో మౌలానా మహమ్మద్ అబ్దుల్ ఫైజ్ తో పాటు అహమద్, ఫరూక్ , మునీర్,శంషుద్దీన్, షౌకత్, జియవుల్లా, షఫివుల్లా, భాషా, రఫీక్, అబ్దుల్ హక్, అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.

మడకశిర ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకారానికి రండి

డైరెక్టర్ కేంచుయాదవ్ పిలుపు

విశాలాంధ్ర - అగళి : కూటమి ప్రభుత్వ మడకశిర ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం సోమవారం మార్కెట్ యార్డ్‌లో నిర్వహించడం జరుగుతుందని అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని డైరెక్టర్ కేంచుయాదవ్ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చైర్మన్, వైస్ చైర్మన్‌లతో పాటు 12 మంది డైరెక్టర్ లను ప్రకటించడం తెలిసిందే. అందులో అగళి మండలం నుంచి టి.శిల్ప కెంచు యాదవ్, శ్రీరాములును డైరెక్టర్‌గా నియమించారు. తెలుగుదేశం పార్టీ నుంచి మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా అవకాశము కల్పించారని సోమవారము ఉదయం 12 గంటల కు మడకశిర మార్కెట్ యార్డ్‌లో ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉంటుందన్నారు. కావున కూటమి నాయకులు కార్యకర్తలు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసి ఆశీర్వదించాలని తెలుగుదేశం పార్టీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కెంచు యాదవ్ తెలిపారు.

యార్డ్ పాలకమండలి ప్రమాణ స్వీకారానికి తరలిరండి

విశాలాంధ్ర-అమరాపురం: మడకశిర మార్కెట్ యార్డ్ పాలకమండలి ప్రమాణ స్వీకారానికి ఈనెల 9వ తేదీ సోమవారం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల సమక్షంలో ఏర్పాటు చేశామని.. ఈ కార్యక్రమానికి అమరాపురం మండల టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో తరలిరావాలని నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి తెలిపారు. అమరాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నరసింహా మూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, పార్లమెంట్ తెలుగువత ఉపాధ్యక్షుడు రఘు, నూతన మార్కెట్ యాడ్ డైరెక్టర్లు గౌడనకుంట విరుపాక్ష, అమరాపురం ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తా, టిడిపి నాయకుడు శివకుమార్, నాగోనపల్లి మంజునాథ్, రవి, సెకునప్ప తదితర నాయకులతో నూతన మార్కెట్ చైర్మన్ గురుమూర్తి, దాసిరెడ్డి, మారుతి, రామకృష్ణ తదితరులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ప్రమాణ స్వీకారానికి తరలిరావాలని కోరారు.

బాలికపై అఘాయిత్యం బాధాకరం

-నిష్పక్షపాతంగా విచారణ చేసి నిందితులను అరెస్టు చేయాలి
- ఎస్పీని ఆదేశించిన మంత్రి సవిత

విశాలాంధ్ర, పెనుకొండ .. బాలికపై అఘాయిత్యం బాధాకరమని నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి తెలిపారు. రామగిరి మండలంలోని కర్ణాటక సరిహద్దులో ఉన్న ఒక గ్రామంలో మైనర్ బాలికపై అఘాయిత్యం చేసిన సంఘటనపై మంత్రి తీవ్రస్థాయిలో స్పందించారు. నిందితులు ఎంతటివారైనా రాజకీయ పార్టీలకు అతీతంగా కఠినంగా శిక్షించాలని నిష్పక్షపాతంగా వ్యవహరించి నిందితులను అరెస్టు చేయాలని సత్యసాయి జిల్లా ఎస్పీ రత్నను ఆదేశించారు. మంత్రి మాట్లాడుతూ.. అభం శుభం తెలియని బాలిక విషయంలో నీచ రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. బాలిక విషయంలో వైసీపీ నాయకులకు చేస్తున్న ప్రచారం దారుణమన్నారు. వారికి కనీసం ఇంకిత జ్ఞానం ఉందా? అని ప్రశ్నించారు. ఈ ఘటనలో ఏ పార్టీ వారు ఉన్నా.. ఏ కులం వారున్నా కఠిన చర్యలు చర్యలు తీసుకోమని చెప్పాం అన్నారు.

జిల్లా క్రికెట్ జట్టుకు ధర్మవరం బాలిక ఎంపిక..

క్రికెట్ కోచ్ రాజశేఖర్

విశాలాంధ్ర-ధర్మవరం: నెల్లూరులో ఈనెల తొమ్మిదవ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే జిల్లా క్రికెట్ టోర్నీకి అనంతపురం జట్టుకు ధర్మవరం క్రికెట్ క్రీడాకారిణి జన్నే గోపి చందన ఎంపికైనట్లు క్రికెట్ కోచ్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం ఆర్డిటి స్పోర్ట్స్ సెంటర్లో శిక్షణ పొందుతున్న జెన్నే గోపీచందన అండర్ -15 బాలికల విభాగంలో అనంతపురం జట్టుకు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ధర్మవరంలోని ఆర్డిటి క్రీడా మైదానంలో ఎంపికైన గోపి చందనాను క్రికెట్ అసోసియేషన్ మండలాధ్యక్షుడు వడ్డే బాలాజీ, కార్యదర్శి శివ శంకర్ లు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్‌డిటి ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం వల్లనే ప్రతిభ ఉన్న క్రీడాకారులు ఎంతోమంది ఈ విధంగా ఎంపిక కావడం నిజంగా సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఇటువంటి క్రీడా శిక్షణ ఆర్డిటి ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

మంత్రి సవిత అధికారులపై దురుసుగా ప్రవర్తించారనేది అవాస్తవం

తహసీల్దార్ శ్రీధర్

విశాలాంధ్ర, పెనుకొండ .. మంత్రి సవిత అధికారులపై దురుసుగా ప్రవర్తించారనేది అవాస్తవమని తహసిల్దార్ శ్రీధర్ అన్నారు. శనివారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈనెల 1వ తేదీన పట్టణంలో రేషన్ దుకాణాలు ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రికి స్వాగతం పలికేందుకు సీఎస్డిటి ప్రభావతి అందించిందన్నారు. బొకే తీసుకున్న మంత్రి సెక్యూరిటీ సిబ్బందికి వెనకకు అందజేసే క్రమం కింద పడిందని చెప్పారు. ఇది కొన్ని మీడియా వక్రీకరించి మంత్రి అధికారులపై దురుసుగా ప్రవర్తించిందని ప్రచారం చేస్తున్నారని ఇది అవాస్తవమని ఆయన వివరించారు. అధికారులపై మంత్రి ఎప్పటికీ దురుసుగా ప్రవర్తించలేదని అధికార కార్యక్రమాల్లో సైతం అధికారుల పట్ల గౌరవం గా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. ఇలాంటి వార్తలు ప్రచారం చేసే ముందు మాతో వివరణ తీసుకుంటే నిజాలు వెలుగులోకి వస్తాయని తప్పుడు వార్తలు ప్రచారం చేయడం తగదని ఆయన తెలిపారు. ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేసి అధికారులను ఇబ్బందులకు గురి చేయడం భావ్యం కాదన్నారు. సమావేశంలో ఆర్ఐ భాస్కర్ రెడ్డి వీఆర్వోలు తేజ యశస్విని, బషీర్, ఉదయ్ పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ జిల్లా చైర్మన్ ఫర్ విజన్‌గా లయన్ గూడూరు మోహన్‌దాస్ ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని లయన్స్ క్లబ్ లో విశేష సేవలు అందించిన లయన్స్ క్లబ్ గూడూరు మోహన్ దాస్‌ను గుంతకల్ లయన్స్ ఇంటర్నేషనల్ కార్యాలయం వారు ఇంటర్నేషనల్ డిస్టిక్ చైర్మన్ ఫర్ విజన్‌గా ఎంపిక చేశామని.. శనివారం పీఎంయు ఎఫ్ లయన్ ఇల్లూరు గోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లూరు గోపాలకృష్ణ మాట్లాడుతూ గూడూరు మోహన్ దాస్ 1990వ సంవత్సరం నుండి మూడుసార్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా, ఒకసారి జోనల్ చైర్మన్గా, ఒకసారి రీజినల్ చైర్మన్గా, మరొక్కసారి అసోసియేషన్ గవర్నర్గా, పది సంవత్సరాలు జిల్లా చైర్మన్‌గా ఎంపిక కావడంతో లైన్స్ క్లబ్ కు మంచి గుర్తింపుతో పాటు, పేద ప్రజలకు కంటి ఆపరేషన్లు చేయించడంలో మంచి ప్రతిభను కనపరచడం జరిగిందన్నారు. వారి సేవలను గుర్తించి , ఇంటర్నేషనల్ రికగ్నైజ్డ్ డిస్టిక్ చైర్మన్ ఫర్ విజన్ గా ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరు 2025 జూలై నెల నుండి 2026 జూలై నెల వరకు (ఒక సంవత్సరం పాటు) పదవిలో ఉంటారని తెలిపారు. వీరి హయాంలో ప్రజలకు కంటి ఆపరేషన్ పట్ల, కంటి జాగ్రత్తలు పట్ల అవగాహన కల్పిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తదుపరి గూడూరు మోహన్ దాస్ మాట్లాడుతూ తాను లైన్స్ క్లబ్ కు సేవకుడిగా మాత్రమే పని చేశానని, నా విధులు నన్ను ఇంతటి స్థాయికి చేరుకోవడం జరిగిందని తెలిపారు. పేద ప్రజలకు కంటి పట్ల, కంటి ఆపరేషన్ పట్ల అవగాహన కల్పించడంలో మరింత బాధ్యత పెరిగిందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. నా జీవితాంతం లయన్స్ క్లబ్బుకు సేవలు అందిస్తానని వారు స్పష్టం చేశారు. గత 20 సంవత్సరాలుగా ధర్మవరం పట్టణంలోని ఎర్రగుంట లో గల కంటి ఆసుపత్రి కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్‌గా తాను పనిచేస్తున్నానని, నా జీవితాంతం కూడా సేవలు అందిస్తానని తెలిపారు. తదుపరి లయన్స్ క్లబ్ కమిటీ వారు మోహన్‌దాస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా బక్రీద్ పండుగ

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం కేతిరెడ్డి కాలనీలో గల ఈద్గా మైదానంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు బక్రీద్ ప్రాధాన్యతను వివరించారు. తదుపరి ముస్లిం సోదరులు అలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ముస్లిం పెద్దలు, ముతవల్లీలు మాట్లాడుతూ భక్తి.. త్యాగాల సమ్మేళనమే బక్రీద్ అని తెలిపారు. ఈ పర్వదినాన పేదలకు బంధువులకు సొంత కుటుంబానికి మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి పంచడం వల్ల పరస్పర మానవ సంబంధాలు బలపడతాయని తెలిపారు. ఈ సందర్భంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సలాం వారి ప్రవచనం మనకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. బక్రీద్ అనేది ఒక పండుగ మాత్రమే కాదు అని, ఇది భక్తి, త్యాగం, ప్రేమ, సహనం, సమానత్వం, మానవతా విలువల ఉత్కృష్ట రూపమని తెలిపారు.

యోగాంధ్రాను విజయవంతం చేయండి.. ఆర్డీఓ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఈ నెల 11వ తేదీ బుధవారం ఉదయం 6:45 నిమిషాల నుండి 7బీ45 నిమిషాల వరకు యోగ ఆంధ్ర కార్యక్రమములో ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో మహేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కలెక్టర్ చేతన్ హాజరవుతున్నట్లు తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈ యోగాంతర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం యోగా వల్ల కలుగు ఉపయోగాలు, వాటి ప్రాధాన్యత గురించి కలెక్టర్ ప్రసంగం ఉంటుందని.. కావున ప్రజలు, వివిధ ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, యోగా శిక్షకులు, నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని యాదవవీధిలోని కోట, మార్కెట్ వీధి, బడే సాహెబ్ వీధిలో ఈనెల 8వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ ఏఈ నాగభూషణం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున ప్రజలు సహకరించాలని తెలిపారు.

తిరుపతి గోవిందరాజు స్వామి ఆలయంలో ధర్మవరం వారి నగర సంకీర్తన

విశాలాంధ్ర-ధర్మవరం: తిరుపతిలోని శ్రీ గోవిందరాజు స్వామి దేవాలయంలో ప్రతి శనివారం నగర సంకీర్తన కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నగర సంకీర్తన కార్యదర్శి ధర్మాచార్యులు నక్కల వెంకటేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నక్కల వెంకటేష్ వారి శిష్య బృందం ఆలపించిన నగర సంకీర్తన అందరిని ఆకట్టుకుంది. 200 మంది కళాకారులు నగర సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 5 గంటల నుంచి ఏడు గంటల వరకు జరిగిన నగర సంకీర్తన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో గోపీనాథ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ధనుంజయ రెడ్డి, వాసుదేవరెడ్డి, జయమ్మ, ఉషా, బాబు తదితరులు పాల్గొన్నారు.

యోగ శిక్షణపై అవగాహన తరగతులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాంస్కృతిక మండలిలో స్వామి యోగాలయం ఉచిత యోగా శిక్షణ సెంటర్ వారు నిర్వహించిన స్ట్రాంగ్ రూట్స్ స్ట్రాంగ్ వింగ్స్ తల్లిదండ్రులు వారి పిల్లలు అనే అంశం మీద శిక్షణ అవగాహన తరగతులు లను మోటివేషనల్ స్పీకర్ పావని చంద్రన్ ప్రొజెక్టర్ ద్వారా సమాచారాన్ని దృశ్యరూపకంగా చూపిస్తూ ప్రేరణత్మకంగా ఈ ప్రసంగాన్ని నిర్వహించడం జరిగింది. యోగా మాస్టర్స్, మోటివేషనల్ స్పీకర్స్ అయినా చంద్రశేఖర్ భువనేశ్వరి సమక్షంలో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు వారి పిల్లలు కూడా ఎంతో లబ్ధి పొందడం జరిగిందని తెలిపారు. యోగా వల్ల ప్రతి మనిషికి మనశ్శాంతి, ఒత్తిడి నుంచి దూరం కావుట, సమాజంలో టెన్షన్ నుండి బయటపడే విధానాన్ని అవగాహన తరగతుల్లో వివరించారు.

ఒక్క రోజులో తప్పిపోయిన విద్యార్థినిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

విశాలాంధ్ర-ధర్మవరం: ఒక్కరోజు వ్యవధిలోనే వచ్చిన ఫిర్యాదు మేరకు తల్లిదండ్రులకు బాలుని టూ టౌన్ పోలీసులు అప్పగించారు. వివరాలకు వెళితే పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన నారాయణస్వామి కుమారుడు రాజు శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి రాలేదని తండ్రి నారాయణస్వామి టు టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తును వేగవంతం చేశారు. తప్పిపోయిన రాజు ఎంసెట్‌లో ర్యాంకు రాలేదని తల్లిదండ్రులు మందలించారన్న క్షణికావేశంలో శుక్రవారం ఇంటి నుంచి వెళ్లిపోయారు. అయితే టీచర్స్ కాలనీలో బంధువుల ఇంట్లో ఉన్నట్టు సమాచారం రావడంతో విద్యార్థి రాజును పోలీసులు పిలుచుకొని వచ్చి తండ్రి నారాయణ స్వామికి సీఐ రెడ్డప్ప సమక్షంలో అప్పగించారు. తదుపరి టూ టౌన్ పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

హాకీ పోటీలో జిల్లా జట్టు ప్రతిభ

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రస్థాయి టోర్నీలో శనివారం శ్రీ సత్యసాయి జిల్లా జూనియర్ మహిళా హాకీ జట్టు రెండవ రోజు గోల్స్ వర్షం కురిపించి తన సత్తా చాటిందని కోచ్ మారుతి కుమార్, మేనేజర్ అరవింద్ గౌడ్ తెలిపారు. వారు మాట్లాడుతూ హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో భీమవరంలోని బిఎస్సార్ కళాశాల మైదానంలో జరిగిన లీగ్ మ్యాచ్లో రెండవ రోజు జిల్లా జట్టు మంచి ప్రతిభను కనబరిచిందని తెలిపారు. జిల్లా జట్టు 11-0 గోల్డ్ తేడాతో నెల్లూరు జట్టును ఓడించడం జరిగిందని తెలిపారు. జిల్లా జట్టులో నసీమా మూడు గోల్స్, మాధురి బాయ్ రెండు గోల్స్, నవ్య శ్రీ మూడు గోల్స్, పవిత్ర వైష్ణవి వర్ష ఒక్కొక్కరు ఒక గోల్స్ చేయడంతో జిల్లా జట్టుకు విజయానికి కానుక కావడం జరిగిందని తెలిపారు.

ఆర్మీ ఉద్యోగులకు అండగా ఉంటాం

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల పరిధిలోని ఆర్మీ, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్ఐ కృష్ణమూర్తి తెలిపారు. శనివారం రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు ఎస్సైని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవానులు విధి నిర్వహణలో భాగంగా రాష్ట్రాల సరిహద్దుల్లో పనిచేస్తుంటారని, అలాంటి జవాన్ల కుటుంబాలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించాలని, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించాలనిఎస్సైని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ ఉద్యోగుల సంఘం నాయకుడు సంద్ర శ్రీనివాసులు, జనసేన పార్టీ మండల కన్వీనర్ దాసరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన అర్చకుడు నరసింహ బట్టర్ మృతి

విశాలాంధ్ర-అమరాపురం : మండల కేంద్రమైన అమరాపురంలో నివాసం ఉంటున్న ప్రధాన అర్చకుడు నరసింహ బట్టర్(66) శనివారం తుమకూరులో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు హరీష్ బట్టర్, నరేష్ బట్టర్ తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న అర్చకులు నరసింహ బట్టర్ ఆసుపత్రికి తరలించామని ఆసుపత్రిలో మృతి చెందినట్లు తెలిపారు. వీరి అంత్యక్రియలు ఆదివారం అమరాపురంలో నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రధాన అర్చకుడు నరసింహ బట్టర్, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం, శ్రీ శనీశ్వర స్వామి దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం ,నిడగల్లు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, హుడుగురు నరసింహస్వామి దేవాలయం, అంతేకాకుండా పెళ్లిళ్లు, సత్యనారాయణ పూజలు నిర్వహించేవారని మంచి పేరును సంపాదించుకున్నారు. ప్రధాన అర్చకులు నరసింహ భట్టారు స్వామీజీ మృతి మండల ప్రజలకు, ఆర్యవైశ్యులకు, అందరికీ తీరని లోటు కలిగింది.

ఘనంగా బక్రీద్ పండుగ

అమరాపురంలో..

అగళి ఈద్గా మైదానంలో..

విశాలాంధ్ర-గోరంట్ల : బక్రీద్ పండుగను శనివారం ముస్లిం మైనార్టీలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, పట్టణంలోని నూతన ఈద్గా మైదానం,పాత ఈద్గా మైదానం,పాలసముద్రం, పులేరు, బూదిలి, మల్లాపల్లి, గౌనివారిపల్లి, వానవోలు గ్రామాల ఈద్గా మైదానాలకు ముస్లిం మైనార్టీలు మసీదుల నుండి ర్యాలీగా చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, మత గురువులు ప్రతి ఒక్కరిలో శాంతి స్వభావతత్వం కలగాలని,ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా మెలగాలని సుఖశాంతులతో జీవించాలని తదితర ఖురాన్‌లోని సూక్తులను బోధించారు, ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా గోరంట్ల సీఐ బోయ శేఖర్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

హిందూపురంలో..

బుక్కపట్నంలో..

నంబులపూలకుంటలో..

బక్రీద్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలో జామియా మస్జిద్ లో ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ పండుగలో మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు వీరయ్య పాల్గొన్నారు. బక్రీద్ పండుగ అందరికీ సంతోషాన్ని అందించాలని కోరుకుంటూ, మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సహోదర భావాన్ని అందరూ అనుసరించాలని ఆకాంక్షించారు. త్యాగం, దానంకి ప్రత్యేకతయే బక్రీద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తువలి నూరుల్లా, అమర్నాథ్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

గుడిబండలో..

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 08, జూన్ 2025

ఆర్డీటీని కాపాడుకుందాం

- ప్రభుత్వ అడ్డంకులు అధిగమిస్తాం
- రాజకీయ ప్రయోజనాల కోసం పాదయాత్ర చేయడం లేదు
- మాజీ ఎంపీ తలారి రంగయ్య

విశాలాంధ్ర-శెట్టూరు: కూటమి ప్రభుత్వం ఎన్ని అడ్డం కులు సృష్టించినా తన పాదయాత్ర ఆగదని, ఆర్డీటీని కాపాడుకోవడమే లక్ష్యమని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య స్పష్టం చేశారు. ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆయన చేపట్టిన ఆర్డిటి పరిరక్షణ పాదయాత్ర 4 రోజు శెట్టూరు మండలంలో సాగింది. ఈ సందర్భంగా మండలంలోని యాటకల్లు చిన్నంపల్లి బొచ్చుహళ్లి, రంగయ్యకు స్థానికులు ఆత్మీయ స్వాగతం పలికారు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. సేవ్ ఆర్డీటీ పాదయాత్రలో మహిళా సంఘ సభ్యులు, ముస్లిం సోదరులు సంఘీభావం తెలియజేశారు ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ ఆర్డీటీ కోసం పాదయాత్ర చేస్తుంటే పోలీసులు అడ్డుకుని విరమించుకోవాలని ఒత్తిడి తీసుకొచ్చారన్నారు. పోలీసులతో పోరాడి ప్రజల మద్దతు ఇవ్వడంతో యాత్ర ముందుకు సాగిందని గుర్తుచేశారు. ఆర్డీటీ ఎఫ్సీఆర్ రెన్యువల్ చేయకుండా కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వాలు అడ్డుపడుతున్నారని అని అన్నారు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. తాను రాజకీయాల కోసం ఈ కార్యక్రమం చేపట్టలేదని పేదల బతుకులు కోసం చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. ఆర్డీటీని మూసివేస్తే బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ నేతలు మాదినేని ఉమా మహేశ్వర నాయుడు వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చాములూరు రాజగోపాల్ మండల కన్వీనర్లు ఎంఎస్ రాయుడు, ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, డి.తిప్పేస్వామి, గ్రామ సర్పంచులు గొల్ల ఈరన్న, విరుపాక్షి గౌడు, ఎంపీటీసీ నరసింహులు, సోమశేఖర్,చటకుల రామాంజనేయులు, వీరాంజనేయులు, మండల వ్యాప్తంగా వివిధ మండలాల గ్రామ సర్పంచులు నాయకులు కార్యకర్తలు మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాన్యువల్ ద్వారానే బదిలీలు చేపట్టాలి

విశాలాంధ్ర-యాడికి: ఉపాధ్యాయ బదిలీలలో భాగంగా చివరన చేపట్టదలిచిన సెకండరీ గ్రేడ్ టీచర్స్ బదిలీలను మాన్యువల్ ద్వారా బదిలీలు చేపడుతామని గతంలో ఉపాధ్యాయ సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యాశాఖ అధికారులు స్పష్టంగా తెలియజేశారు. కానీ ఇప్పుడు మాట మార్చి అందుకు భిన్నంగా వెబ్ కౌన్సిలింగ్ విధానం చేపడతామని చెప్పడాన్ని ఏపీటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ శనివారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను ఎంతో గందరగోళానికి గురిచేసిన వెబ్ కౌన్సిలింగ్ విధానం కాకుండా అధికారులు చెప్పినట్లుగా మాన్యువల్ విధానాన్ని కొనసాగించాలని స్థానిక ఎం ఆర్ సి కార్యాలయం వద్ద ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నబి రసూల్ జయరాం రెడ్డి కృష్ణమూర్తి షేక్షావలి నాగరాజు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కణేకల్లు: బక్రీద్ పండుగను పురస్కరించుకొని కనేకల్ మాజీ జెడ్పిటిసి గెనిగేరా నాగిరెడ్డి ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం నాడు వారు విలేకరులతో మాట్లాడుతూ త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అని అన్నారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతిమానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని అన్నారు. తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. ముస్లిం సోదరులందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లా చల్లగా చూడాలని వారు ఆకాంక్షించారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఆపదలో ఉన్న మిత్రుడు కుటుంబానికి ఆర్థిక చేయుతను అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. తోటి మిత్రులు. మండల కేంద్రానికి చెందిన బడిగే చిదానంద ఇటీవల అనారోగ్యం తో బాధపడుతు ఆకస్మికంగా మృతి చెందాడు. అతడికి భార్య తిరుమల, ఒక అమ్మాయి, ఇద్దరు కుమారులు ఉన్నారు. చిదానంద మృతి చెందడంతో కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది. బాధిత కుటుంబ పరిస్థితిని చూసి 2000-01 బ్యాచ్కు బొమ్మనహాళ్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు రూ. 75 వేలు బాండ్ను చిదానంద భార్య తిరుమలకు అందజేశారు. పూర్వ విద్యార్థులు పయ్యావుల శ్రీకాంత్, వన్నూరుస్వామి, శివనాగర్జు, శ్రావణ్ తదితరలు ఉన్నారు.

మురుగు కాలువలో..
పందుల సైరవిహారం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోనివంక గడ్డన నాగుల కట్ట వీధిలో పోలా హనుమంతు ఇంటి పరిసరాలలో మురుగు నీటి కాలువ లో మురికి వాసనతో పందుల సైరవిహారం చేస్తున్నాయని కాలనీ వాసులు వాపోయారు.గత కొన్ని నెలలుగా కాలువలు వర్క్ చేయబడతామని కాలవలు తీసి పెండింగ్ పెట్టారని, కాలవ వర్కు చేయకపోవడంతో అందులో పందులు డ్రైనేజీ వాటర్ అన్ని కలుషితమై మురికి వాసన వెదజల్లుతుందని తెలిపారు . పిల్లలకు అందులోనీ దోమల వలన డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాలు వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు మురికి కాలువల మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నాహొబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి రమేష్ బాబు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతిరూపం బక్రీద్

విశాలాంధ్ర-బుక్కపట్నం: త్యాగానికి ప్రతిరూపమైన బక్రీద్ పండగను ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. సందర్భంగా మండల కేంద్రంలో ముస్లిం సోదరులు జామియా మసీద్ నుంచి ర్యాలీగా వెళ్లి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానాలు బక్రీద్ పండుగ విశిష్టతను వివరించారు. అనంతరం ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

విద్యాసంస్థలు మాఫియా
అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-రాయదుర్గం: విద్యాసంస్థలు కార్పొరేట్ పాఠశాలలో అధిక ఫీజులు నుండి తల్లిదండ్రులు రక్షించడంలో ప్రభుత్వం విఫలం అయిందని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ పత్రికా సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బంగి శివ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా కార్పొరేట్ కబంధహస్తాల నుంచి తల్లిదండ్రులను రక్షించడంలో ప్రభుత్వం విఫలం అయిందని కార్పొరేట్ విద్యాసంస్థలు రాయదుర్గవ వ్యాప్తంగా విద్య మాఫియా కు శ్రీకారం చుట్టినప్పటికీ అరికట్టడంలో అలసత్వం వహిస్తున్న విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే పాఠ్యపుస్తకాలు పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్స్ పాఠ్యపుస్తకాలు పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తు కార్పొరేట్ విద్యాసంస్థలు కరువు నేలలో ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా వేళ్ళ నుంచి లక్ష రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తు కార్పొరేట్ నారాయణ ఏ వి ఆర్ విద్యాసంస్థలు విద్యాశాఖ అధికారులు నిద్రమత్తు వదలాలన్నారు. నారాయణ ఏవీఆర్ కార్పొరేట్ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ధనమే ధ్యేయంగా ప్రభుత్వ నియమ నిబంధనలను ఏమాత్రం కూడా పట్టించుకోకుండా తమ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో మంచి విద్య బోధన దొరుకుతుందని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వాలను శాసించేటువంటి పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థలో కార్పొరేట్, ప్రైవేట్ వ్యవస్థలో మార్పులు తీసుకురావడంలో ప్రభుత్వాలు విఫలమయ్యా అన్నది స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వాల్లో మేము మార్పు తీసుకొస్తామని పత్రిక ప్రకటనలు చేయడం తప్ప ఆచరణలో మాత్రం శూన్యమన్నారు. రాయదుర్గం నియోజకవర్గం లోని కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, పాఠ్య పుస్తకాలు దోపిడీని అరికట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ గా ఆందోళన కార్యక్రమాలు చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గౌతమ్ వల్లి అనిల్ సాయి విష్ణు గణేష్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎవరు బదిలిచేయలేరన్న ధీమా..!

విశాలాంధ్ర - అగళి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత 15 సంవత్సరాలుగా పాతుకుపోయిన వైద్యాధికారి 6 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్త తన హవాను కొనసాగిస్తూ తన విధులను కిందిస్థాయి ఆశ కార్యకర్తల చేత చేయిస్తూ కొనసాగుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఆ ఆరోగ్య కార్యకర్తకు అక్కడే పనిచేస్తున్న వైద్యాధికారి అండదండలు పుష్కలంగా ఉండడం తో నన్ను ఎవరు ఎమి చేయలేరన్న ధీమా ఆమె లో కనిపిస్తుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారి ఉన్నతధికారులను మచ్చిక చేసుకొని విధులకు సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలనుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ ఇద్దరు విధులలో సమయపాలన పాటించకుండా స్వంత పనులు చేసుకుంటూ కిందిస్థాయి సిబ్బంది తో వారికి అప్పగించిన పనులను చేయిస్తూ డ్యూటీ టైంలో సొంత పనులపై మండలంలో తిరుగుతూ ప్రజాప్రతినిధులను పలకరిస్తూ కర్తవ్యాన్ని మరిచి జీతాల కోసం పనిచేస్తున్నారని అభిప్రాయం వెళువేతుతుంది. కొంతమంది వైద్య సిబ్బందిపై సమయపాలన పాటించకపోవడంతో ఉన్నత అధికారుల నోటీసులు కూడా అందించినట్లు విశ్వనియ సమాచారం. రోగులు వైద్య కేంద్రానికి వస్తే వారిపై కసురుకుంటూ ఇక్కడ మందులు లేవని ఆ జబ్బు వైద్యం చేయడం కుదరదని వీరు కర్ణాటక వెళ్లి పెద్ద డాక్టర్ను చూపించుకోవాలని సలహా ఇస్తూ నట్లు సమాచారం.

వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌పై అవగాహన

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని రాళ్లపల్లి రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ రంగంలో అధిక మోతాదులో ఉపయోగించే ఎరువులు పురుగుమందులకు స్వస్తి చెప్పి పంటల సాగులో రైతులు వైవిధ్యతను ప్రోత్సహించాలని కృషి విజ్ఞాన కేంద్రం కళ్యాణదుర్గం శాస్త్రవేత్త బాలాజీ నాయక్ రైతులకు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోని 700 జిల్లాలలో శాస్త్రీయ బృందాలు గ్రామాలలో పర్యటించి నూతన సాంకేతికత మరియు కేంద్ర రాష్ట్ర వ్యవసాయ పథకాలపై నూతన పద్ధతులు వంగడాల విషయాలు డ్రోన్,స్ప్రేయింగ్ అంశాలపై మరియు పంటల సాగులో అనువైన విత్తనాలు వాతావరణ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సలహాలు సూచనలు పాటించడం ఎక్కువ మందుల పిచకారీ తదితర అంశాలు అధిక దిగుబడి పై ఆధారపడి ఉంటాయని అన్నారు. రాగి మొక్క జొన్న వేరుశనగ పత్తి పంట సాగుకు ముందు పచ్చిరొట్ట ఎరువులు వేయడం ద్వారా భూసారం పెరుగుతుందని రాళ్లపల్లి పరిధిలోని రైతులకు అవగాహన కలిగించారు.అనంతరం భూసార పరీక్ష పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల అభిప్రాయాలను వ్యవసాయ ఎదుర్కొంటున్న సమస్యలను వాటి నివారణ చర్యల గురించి చర్చించారు.అలాగే వివిధ రంగాల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాల గురించి వివరించారు, రైతుల నుండి సేకరించిన మట్టి నమూనాలను పరీక్ష చేయించి వచ్చిన ఫలితాలను రైతులకు వివరించి రైతులకు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరనరేష్, రైతు సేవ కేంద్రం అధికారి నరేష్, జెడ్బిఎన్ ఎఫ్, సిబ్బంది రాళ్లపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం రోడ్ ఎక్కిన మహిళలు

విశాలాంధ్ర - కూడేరు : మండలం పరిధిలోని ఉదిరింపుకొండ గ్రామంలో గత 20 రోజులుగా త్రాగునీటి కోసం మహిళలు ప్రజలు తీవ్ర ఒడిదుడుకులకు లోనయ్యారు, త్రాగునీటి సమస్య ఎక్కువ కావడంతో అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంటే మహిళలు తీవ్ర ఆవేదానికి గురై జాతీయ రహదారిపై ఖాళీ బిందెలతో బిఎస్ఎన్ఎల్ వృత్తం చేసి రాస్తారోకా చేశారు, కిలోమీటర్ల మేర వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి, తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని మహిళలు డిమాండ్ చేశారు, ఈ విషయం తెలుసుకున్న కూడేరు పోలీసులు హుటాహుటిన సిఐ రాజు తమ సిబ్బందిని అక్కడికి పంపించి ప్రజలతో మాట్లాడి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ అధికారులతో మాట్లాడి నీటి సమస్యను త్వరలో తీరుస్తామని అధికారులు తెలియజేయడంతో ప్రజలు మహిళలు శాంతించారు, కూడేరు పోలీసులు ద్వారా ఆయననీటి సమస్య తీరుతుందేమో అని ప్రజలు ఆశగా రాస్తారోకో కార్యక్రమాన్ని విరమించారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల కేంద్రంతోపాటు, మండలంలోని ఉద్దేహాళ్, శ్రీధరఘట్ట, గోవిందవాడ, దర్గాహొన్నూరు, ఎళంజి, కలుహొళ్ల తదితర గ్రామాల్లో ఈద్గాలు, మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు. ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా మైదానాల్లో సందడి వాతావరణం కనిపించింది. తుంగభద్ర ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కేశవరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, స్టోర్ డీలర్ సంఘం అధ్యక్షులు పయ్యావుల మోహన్, క్లస్టర్ కన్వీనర్ మాలపాటి ధనంజయ, టీడీపీ నాయకులు పయ్యావుల నాగరాజు, పయ్యావుల అనిల్, మల్లీడు శీన తదితరలు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

రక్తదానం చేసిన ముస్లిం సోదరులు

విశాలాంధ్ర-గుంతకల్లు: మత సామరస్యం మా నినాదం రక్తదానమే మా విధానం అని రెడ్ డ్రాప్ ఫౌండర్ రెహమాన్ అన్నారు. శనివారం స్థానిక బక్రీద్ పండుగ సందర్భంగా రెడ్ డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది.ముస్లిమ్ సోదరులతో పాటు హిందూ, మరియు క్రిస్టియన్ సోదరులు కూడా పాల్గొని దాదాపు 227 మంది రక్తదానం చేయడం విశేషం. హైదరాబాద్ నుండి ఉరవకొండ వరకు ఈ కార్యక్రమంలో వచ్చి బ్లడ్ డొనేట్ చేసారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సోదరులు గుంతకల్ నియోజకవర్గం ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి విచ్చేసి రక్తదాతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో రెడ్ డ్రాప్ ప్రెసిడెంట్ గులాం మహమ్మద్, ప్రధానకార్యదర్శి షఫీ, వైస్ ప్రెసిడెంట్ దివాకర్,గౌరవ అధ్యక్షులు ఇస్మాయిల్, ముస్లిం కమిటీ సభ్యులు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

విశాలాంధ్ర-కణేకల్లు: కణేకల్ మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు శనివారంనాడు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని జామియా మసీదులో ఉదయం నుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జామియా మసీదు నుండి ర్యాలీగా బయలుదేరి అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ ప్రవచనాలు చదువుతూ రాంనగర్ లోని ఈద్గా మైదానంలో మత గురువులు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు .మత గురువులు బక్రీద్ పండగ విశిష్టతను వివరించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండగ సందర్భంగా ఎస్ఐ నాగ మధు సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

విశాలాంధ్ర-గుడిబండ: బక్రీద్ పండుగ వేడుకలను ముస్లిం మైనార్టీలు భక్తిశ్రద్ధలతో శనివారం జరుపుకున్నారు, రాళ్లపల్లి, గుడిబండ, మందలపల్లి, కొంకల్లు, ఎస్.రాయపురం,గ్రామాలలో గల ఈద్గా మైదానాలలో ముస్లిం మైనార్టీలు వారి వారి మసీదుల నుండి ర్యాలీగా చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, అదేవిధంగా ముస్లిం మత గురువులు ప్రతి ఒక్కరిలో శాంతి స్వభావతత్వం కలగాలని,ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా మెలగాలని సుఖశాంతులతో జీవించాలని ఖురాన్ లోని ఆధ్యాత్మి కథను బోధించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.